# గరిక పువ్వు

### బి. విజయలక్ష్మి




"ఎక్కడికెళ్ళావు....!"

నా భార్యను గద్దించి అడిగాను. దుఃఖంతో కళ్ళు తుడుచుకుంటూ ఇంట్లోకి వస్తున్న, ఆమె నా అరుపు విని, అచ్చట ఆగింది. మాకు వివాహమై ఇంతకాలం గడిచింది. కాని ఏనాడు ఆమె కంట కన్నీరు చూసి ఎరుగను. కన్నీరు పెట్ట వలసినంత దుస్థితి నా ఇంట్లో లేదు. మరి కన్నీరుకు కారణమేంటిది? కొంపదీసి బాబు విషయం తెలిసి వుంటుందా ఏమి? నా గుండె గుబ - గుబ లాడింది. తెలిస్తే ఇంకేమైన ఉందా? ఇల్లు పీకి పందిరేస్తుంది. ఏడ్పులు బొబ్బలతో కొంపను కొల్లేరుగా మార్చుతుంది.

మాకు చాలా కాలానికి కలిగిన ఏకైక సంతానం మా బాబు. వాడంటే మాకు పంచ ప్రాణం. లేక - లేక కలిగిన పిల్లలపైన తల్లి-తండ్రులకు అధికమైన ప్రేమానురాగాలు ఉండటము సహజమే. మాకు అంతే - మా ఆవిడకు మరీ ఎక్కువ. వాడి కాలుకు ముళ్ళు గుచ్చుకుంటే, తన గుండెలో గునుపం గుచ్చుకున్నంతగా బాధపడుతుంది. నేను విన్న విషయం తెలిస్తే, గుండె పగిలి మరణిస్తుందని నా భయం. అందువలన ఆమెకు ఇప్పుడిప్పుడే చెప్ప

పలుచుకో లేదు. ఇంతకూ కన్నీరుకు కారణం అర్థం కావడము లేదు.

"ఈ రోజు ఇంత తొందరగా వచ్చారేంటండి?" వాల్ క్లాకులో టైమ్ చూస్తు అడిగింది.

ఆమె అడిగిన దాంట్లో కారణం లేకపోలేదు.

ఉదయం పదింటికి ఆఫీసుకు వెళ్ళి, రాత్రి పదకొండింటికి వస్తుంటాను. సాధారణ వర్కరు వలె ఎనిమిది గంటలు డ్యూటీ చేసుకొని, ఇంటికి వచ్చేవారిలా నాక్కుదరదు. నాది బాధ్యతాయుతమైన ఉద్యోగం. "అల్యుమినియమ్ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీకి మేనేజింగ్ పార్టనర్‌గా పని చేస్తున్నాను. దాని బరువు బాధ్యతలు నామీద ఉన్నాయి. అకౌంటింగులు చూసుకొని, మీటింగులకు అటెండయ్యేసరికి అంతే టైమ్ పడుతుంది. నాకు టైమ్ సెన్స్ అంటే చాలా ఇష్టం కాని చేసే ఉద్యోగానికి అది సరిపడదు.

నేను విన్న భయంకర విషయం ఈమెకు చెప్పాలని తొందంగా రావలసి వచ్చింది. లేకుంటే - వచ్చేవాణ్ని కాదు. తీరా ఆమె కన్నీరు చూసి, చెప్పాలని అనుకున్నా చెప్పలేకపోయాను.

"ఎక్కడికెళ్ళావు? ఎందుకేడుస్తున్నావు?" అనుమాన నివృత్తి కోసం అడిగాను.

"పక్క వీదిలో ఎవరో ముస్లీం అతను 'ఉరి' వేసుకొని మరణించాడంటే, వెళ్ళి చూసి, వచ్చానండి. పాపం! అతనికి తొమ్మిది మంది పిల్లలంట. అంత మందిని పోషించాలంటే, ఈ రోజుల్లో చాలా కష్టం కదండి. వచ్చిన జీతం సరిపడక ఊరి నిండా అప్పులు చేసి ఉంటాడు. అప్పుల వారి బాధలు భరించలేక ఉరి వేసుకొని మరణించి ఉంటాడని అనుకుంటాను అంతే కదండీ." అని బాధగా చెప్పి, కన్నీరును తుడుచుకున్నది.

ఆమె చెపుతుంటే కంఠం గాద్గదికమైంది. కళ్ళు జలాశయాలైనవి. స్త్రీ హృదయం అతి సున్నితమైంది అనుకున్నాను. కన్నీటికి కారణం తెలిసిపోయింది.

"అతని పేరేంటన్నావు. ఎందులో పని చేస్తున్నాడట". యధాలాపంగా అడిగాను.

"ఎందులో పని చేసేది తెలియదు. పేరు "కరీం-పాషా" అని అచ్చటి వారు అనుకొంటుంటే విన్నాను".

ఆ పేరు వినగానే, ఉలిక్కిపడి లేచి కూర్చున్నాను.

"ఏంటీ ! చింత చెట్టు కింద గుడిసెలో ఉండే పాషా గురించేనా నువ్వు చెప్పేది". కంఠం వణికింది.

"అవునండి అతడే....."

## నాగ తమిళ రీమేక్?

*ఏ.ఎం. రత్నం ఎన్టీఆర్‌తో నిర్మిస్తోన్న నాగ చిత్రానికి ఇటీవల తమిళంలో విడుదలైన చిత్రం ఆధారం అని తెలిసింది. తమిళంలో విజయ్ నటించిన తమిళన్ చిత్రానికి నాగ రీమేక్ అని రూఢీగా తెలిసింది. నాగలో కథను కొద్దిగా మార్చారని తెలిసింది. హీరో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చేస్తుంటాడు. అనుకోని పరిస్థితుల వల్ల అతనికి సిఎం అయ్యే అవకాశం వస్తుంది. అతను సిఎం అవుతాడా లేక పదవి లేకుండానే సమస్యలను డీల్ చేసి నిరూపించుకుంటాడా అనేది క్లైమాక్స్.*



గుండె మీద బండ పడినట్లు "పాషా" అని అరిచాను. కాదు గావుకేక పెట్టాను. శరీరమంతా చెమటలు పట్టాయి.

అకస్మాత్తుగా నాలో కలిగిన మార్పులకు విస్తుపోయింది.

"మీకేమైందండి. అలా మారిపోయారు. అతను మీకు తెలుసా?"

"తెలుసునా అంటావేంటే? అతడు పనిచేసేది మా ఫ్యాక్టరీలో నా ఆఫీసులోనే. అయ్యో పాషా! ఎంత పని చేసావు. తొందర పడ్డావు పాషాజీ. చాలా తొందరపడ్డావు. ఒక గంట ఓపిక పట్టి ఉంటే నీ త్యాగానికి తగిన ప్రతిఫలం దొరికి ఉండేది. నీ పట్ల నేనెంత మూర్ఖంగా ప్రవర్తించాను. నా పాపానికి నిష్కృతి లేదు?" అంటూ గిల-గిల కొట్టుకున్నాను వల-వల ఏడ్చాను.

నా ఆవేదన చూస్తూ నా భార్య ఆశ్చర్య చకితురాలైంది.

"అతడు చావలేదు. నేనే చంపాను. పద - త్వరగా వెళ్ళి ఆ పుణ్యాత్ముణ్ని దర్శించుకుందాము". అంటూ అతని ఇంటివైపు పిచ్చిగా పరుగు పెట్టాను. నా వెనుకాల ఆమె.

కరీం పాషా ఇంటి నిండా జనం గుమిగూడి ఉన్నారు. కన్నీళ్ళతో తమ సంతాపాన్ని తెలియజేస్తున్నారు. నేను శవంపై పడ్డాను.

"పాషాజీ! నన్ను క్షమించు. పదవి గర్వంతో నీ త్యాగాన్ని ఎగతాళి చేశాను. నిజం గ్రహించే సరికి కొంత ఆలస్యమైంది. దాని ఫలితం ఇంత దారుణంగా ఉంటుందని ఊహించలేక పోయాను. హే భగవాన్! నా పాషాను నాకివ్వండి. ప్లీజ్ నాకు ఇవ్వండి." అంటూ దుఃఖంతో కుప్పకూలి పోయాను.

"ఏమండీ!! మీరు ఇంత గొప్పవారై ఉండి ఒక సాధారణ వర్కరు కోసం తల్లడిల్లుచున్నా రెందుకండీ. అంతటి గొప్ప త్యాగమేమి చేసాడండీ?"

"అతడు సాధారణమైన వర్కరేగాని అతడు మనకు చేసిన త్యాగం అసాధారణమైంది".

నన్ను నా దుఃఖాన్ని చూసి, అచ్చట ఉన్నవారు అప్రతిభులైనారు.

"అతడు మనకు చేసిన అంతటి గొప్ప త్యాగమేదో నాకు వినిపించండి" అంది భార్య.

"అది చెప్పాలనే నేడు తొందరగా రావడానికి కారణం. నీ హృదయం అతి సున్నితమైంది. నేను చెప్పేది విని తట్టుకోలేవని తెలిసి, చెప్పలేదు. నువ్వు బలవంత పెట్టుచున్నావని కాదు. చెప్పవలసిన సమయం ఆసన్నమైందని, చెప్పుచున్నాను. గుండె దిటవు చేసుకొని విను".

ఈ ఉదయం ఏమైందంటే....!

* * *

"ఎల్లయ్యా! కరీం పాషా ఇంకా రాలేదా-?" అటెండర్‌ను కేకేసి - అడిగాను. మా ఆఫీసులో అతనే సీనియర్ అటెండర్. అతని తరువాత కరీం పాషా.

"రాలేదండి. అతనికి ఖచ్చితమైన టైమ్ అంటూ ఏమీ లేదండి. వస్తే మరో గంటలో రావచ్చును. ఈ మధ్యన అతడొక ఆపద్బాంధవుడైనాడు. ఊరందరి కష్టాలూ తనవేనంటాడు. ఇపుడు ఏ సహాయ కార్యక్రమములో మునిగి ఉన్నాడో తెలియదు." ఎగతాళిగా చెప్పి ఆఫీసును శుభ్రపరుచుటలో లీనమైనాడు.

"ఇతనితో పెద్ద తల నొప్పి వస్తుందయ్యా. ఎన్నోసార్లు వార్నింగ్ లెటర్లు ఇచ్చి చూసాను, అతనిలో మార్పు రాలేదు. ఈ సారికి క్షమించేది లేదు. ఏకంగా సస్పెండే చేసేస్తాను. అప్పుడు

రోగం కుదురుతుంది నాన్‌సెన్స్"కు దృఢముగా కటువుగా అన్నాను.

"అంత పనీ చేయకండి సార్. గంపెడు పిల్లలున్నారు. వారిని పోషించలేక చస్తాడు. అతని పరిస్థితిని సానుభూతితో ఆలోచించండి. కోపం పనికిరాదండి" నన్ను శాంతపరిచే ప్రయత్నం చేస్తున్నాడు.

"హూఁ.... సరే... నువ్వెళ్లి నీ పని చూసుకో" విసుక్కున్నాను. ఇతను నాకు చెప్పడమేమిటి? అహం అడ్డొచ్చింది నాకు.

* * *

"నమస్తే సాబ్!" కరీం పాషా విసురుగా లోనికి వచ్చాడు.

ముఖం నిండా చెమటలు కారుతున్నాయి. దమ్ము ఎగపోస్తున్నాడు. బహుశ! పరుగెత్తుకొని వచ్చి వుంటాడనుకున్నాను. అతని ముఖంలోకి చూసి, వాల్ క్లాక్‌లో టైమ్ చూశాను. పదకొండున్నర. ఒళ్ళు భగ్గుమంది.

"ఇదేనా - నీ డ్యూటీ టైమ్" అరిచాను.

"క్షమించండి సార్! డ్యూటికి వస్తుంటే, క్రాసు రోడ్డులో ఎవరో అబ్బాయికి కారు ఆక్సిడెంటు జరిగిందండి. ఒళ్ళంతా గాయాలై - విపరీతముగా రక్తం పోయింది. ప్రాణాపాయ పరిస్థితిలో రక్తపు మడుగులో కొట్టు-మిట్టాడుచుంటే, చూడలేక పోయాను. ఆలస్యం అయివుంటే, మరణించి వుండేవాడు. వెంటనే గాంధి హాస్పిటల్లో చేర్పించి వచ్చేసరికి కొంత ఆలస్యమైందండి" అర్థతతో చెప్పాడు. ఒక నిండు ప్రాణం కాపాడేననే ఆత్మ తృప్తి వలన కళ్ళు మెరుస్తున్నాయి. "వెరీ గుడ్. నీ కట్టు కథ బాగుంది. ఇంత -వరకు చెప్పిన వాటికంటే, ఇది మరీ బాగుంది. ఏదైనా పత్రికకు పంపించు ప్రచురిస్తారు. లేదా అతని తండ్రితో నీవు చేసిన ఘనకార్యమును వివరించి చెప్పు విని సంతోషించి, నీకు ఏమైనా పారితోషికం ఇచ్చి పంపిస్తాడు". అదోలా చూస్తు ఎగతాళి చేశాను.

"ఇది కట్టుకథ కాదండి. నిజంగా ఉదయం జరిగిన యదార్ధ సంఘటన".

"నీ నాటకాలు నా ముందు సాగవు. నువ్వేంటో నాకు బాగా తెలుసు. పోనీ - ఆ బాబు పేరేంటి? తల్లిదండ్రులెవరు? కనీసం కారు ఎవరిదో చెప్పగలవా? చెప్పలేవు. నాకు తెలుసు నిస్సందేహముగా ఇది కట్టుకథే".

"సారీ - సార్, మీరు అడిగిన వివరాలు చెప్పగల స్థితిలో ఆ బాబు లేడు. స్పృహ కోల్పోయి ఉన్నాడు. కారు ఎవరిదో తెలియదు గాని దాన్ని నడుపుతున్నది ఒక మేడం గారని ఖచ్చితంగా చెప్పగలను. కారు కిటికిలో నుండి ఆమె కొంగు రెప - రెప లాడటము నేను గమనించాను."



## సక్సెస్ మహత్యం

*ఇషా గోపికర్ సెక్సీ డాన్సలతో పాపులర్ అయినప్పట్నుంచీ బిజీగా మారిపోయింది. ఫ్లాప్‌హీరో, మాజీప్రియుడు ఇంద్రకుమార్‌తో గడపడానికి కూడా ఇషాకు తీరికలేదట. ఎంత బిజీగా ఉంటే మాత్రం ప్రియుడ్ని వదిలేసు కుంటావా అంటే, 'ప్రస్తుతం నాకు కెరీర్ ముఖ్యం. అలాంటి వాళ్ళు బోలెడంత మంది దొరుకుతారు, కానీ ఛాన్స్‌లు మళ్ళీ రావుగా అని అంటోంది. అంతా సక్సెస్ మహత్యం.*

అతని మాటల్లో నిజాయితీ ఉట్టి పడుతోంది.

"చూడు పాషా నీతో ఆర్గ్యుమెంటు చేస్తూ కూర్చోవటం నా వల్ల కాదు. ఓపిక, టైమ్ రెండూ లేవు. ఇర్రెగ్యులర్ డ్యూటీ కింద నిన్ను సస్పెండ్ చేస్తున్నాను. రిజిష్టర్‌లో సంతకం పెట్టి నోటీసును తీసుకెళ్ళు". అని రిజిష్టర్‌ను ముందుకు నెట్టాను.

ఊహించని పరిణామానికి ఉలిక్కిపడ్డాడు. దెబ్బ తిన్న పనివాడిలాగ వణక సాగాడు. దుఃఖం ఎగసి వచ్చింది. కన్నీరు ధారలు కట్టింది.

"వద్దు సార్. అలా చేయకండి. పిల్లలు గలవాణ్ని, వారికి అన్నం పెట్టలేక చచ్చిపోతాను. ఈసారికి మన్నించండి. మీ కాళ్ళు మొక్కుతాను. ప్లీజ్ నన్ను మన్నించండి సార్". కాళ్ళ మీద పడి, చిన్న పిల్లాడిలా బోరున ఏడ్చాడు.

అతని ఆవేదన చూసినా, మనసులో జాలి కలుగలేదు. కాని, కోపం ఎగసి వచ్చింది.

"గెట్ అవుట్ నాన్‌సెన్స్. ప్రతిసారి లేటుగా రావడము, కుంటి సాకులు చెప్పి, క్షమించమని అడగటము నీకు పరిపాటైంది. ఎల్లయ్యా! ఇతన్ని బయటకు పంపించు". ఆఫీసు ధ్వనించేలా అరిచాను.

"వద్దండి ఒకరితో గెంటించవలసిన అవసరం లేదండి. నేనే వెడతాను". అతని మనసు గాయపడింది. అభిమానం అడ్డొచ్చింది. అవమానంతో తల వాలింది. పెల్లుభుకుతున్న దుఃఖంతో టేబుల్ వైపు కదిలాడు. వణుకుచున్న చేతులతో రిజిష్టర్‌లో సంతకం పెట్టాడు. తనను సస్పెండ్ చేసిన నోటీసును చేతిలోకి తీసుకున్నాడు. చేతులు జోడించి, భగవంతుని ముందు భక్తుడివలె దీనాతి దీనంగా నిలుచున్నాడు.

"సారు నాకు చదువురాదు. ఇందులో మీరు ఏమి రాసినారో తెలియదు. డ్యూటీకి మళ్లీ ఎప్పుడు రమ్మంటారండి". రుగ్ధ కంఠంతో అమాయకంగా అడిగాడు.

"మళ్లీ రానవసరం లేదు. నీ డ్యూటీ మెజిస్ట్రేట్ ఇచ్చే తీర్పు మీద ఆధారపడి ఉంటుంది వెళ్ళు" అని గద్దించాను.

కరీం పాషా తల ఎత్తి బాధగ చూసాడు. అతని కళ్ళల్లో నీళ్ళు నిండి ఉన్నాయి. వెళ్ళబోతూ, మరల వెనక్కు తిరిగి, నన్ను, ఎల్లయ్యను ఆఫీసునంతా పరిశీలనగా చూసాడు. అదే అతని చివరి చూపు అవుతుందని, అప్పుడు తెలిసి వుంటే, ఇప్పుడు నేనింత క్షోభను అనుభవించేవాడిని కాదు.

నా విచక్షణా రాహిత్యానికి గురి అయిన పాషా ఆఫీసు దాటి నిండు చూలాలిలా కన్నీటి కాల్వలతో బాధగా బరువుగా తల వంచుకొని, దోషిలా వెళ్ళిపోయాడు ఆ నిర్దోషి.

అతడు వెళ్ళగానే పెద్ద ఘనకార్యం సాధించిన వానిలాగా ఎల్లయ్యను చూసాను. అదే క్షణంలో అతడు కళ్ళ నీళ్ళు తుడుచుకోవడము చూసి మనసు గతుక్కుమన్నది.

"ఎల్లయ్యా! పాషాకు నేను చేసింది అన్యాయమంటావా? ఎందుకు దుఃఖిస్తున్నావు?" విస్మయంతో అడిగాను.

"మీ అంతటి వారిని తప్పు పట్టగల స్తోమత నాకు లేదండి. కాని, తొందర పడ్డారని మాత్రం అనగలను".

అతని మాటకు మనసు చివుక్కుమన్నది. అటెండరు నాకు నీతులు చెప్పడమేమిటి?

"అతనికి అదే సరి అయిన పనిష్మెంటు" అని నన్ను నేను సమర్థించుకున్నాను.

"సరె నువ్వెళ్ళు". విసుక్కున్నాను.

నన్ను అదోరకంగా చూస్తూ వెళ్ళిపోయాడు.

* * *

మధ్యాన్నం మండుటెండలో - హుస్సేన్ సాగర్ కట్ట మీద కరీం పాషా యోగిలా విరాగిలా కూర్చొని ఉన్నాడు. దీర్ఘముగా ఆలోచిస్తూ, తదేకముగా చెఱువులోకి చూస్తున్నాడు. మస్తిష్కములో ఎన్నో తుఫానులు చెలరేగుచున్నాయి. ఎగసి పడుచున్న అలల



## పాటల రాశి

అందాల రాశి కెరీర్ అందంగా లేదు. రోజు రోజుకూ దిగజారుతోంది. ఒకప్పుడు పవన్ కల్యాణ్ వంటి హీరోల సరసన నటించిన రాశి ఇప్పుడు పవన్‌కుమార్ అంటూ పేరు తెలియని అరంగేట్రం హీరోల సరసన నటించవల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక హీరోయిన్‌గా ఎలాగూ అవకాశం రాదని ఆలస్యంగా గ్రహించిన రాశి ఇప్పుడు పాటల మీద దృష్టి సారించింది. హీరోయిన్‌గా రోజాతో పోలీస్ సిస్టర్స్‌లో నటించిన రాశి అది అతి దారుణంగా ఫ్లాప్ కావడంతో సత్యాన్ని గ్రహించింది. ఇప్పుడు పెద్ద హీరోల చిత్రాల్లో చిన్న పాటలకైనా ఓకేనంటూ గ్రీన్ సిగ్నల్ ఇస్తోంది.

మాదిరిగా మనసు నిండా కలతలు కల్లోల పరుచు చున్నాయి.

"ఎవరికేమి అన్యాయం చేశాను. నా బ్రతుకు దుర్భరమౌతున్నది. సాధ్యమైనంత వరకు ఇతరులకు మేలు చేయడమేగాని, కీడు చేయడము తెలియదు.

ఇంటి నిండా పిల్లలు, వారిని పోషించుటకు ఊరి నిండా అప్పులు చేయవలసి వచ్చింది. మరో దిక్కు ఆడ పిల్లలు ఎదిగి కంటికి కునుకు లేకుండా చేస్తున్నారు. ఈ జన్మలో వారికి పెళ్లి చేయగల పరిస్థితిలో లేను. ఇంతలో సస్పెండ్ ఒకటి వచ్చి పడింది. ఇంతకూ నేను చేసిన నేర మేమిటి? ఒక పసివాడిని కాపాడటము తప్పా? తెల్లవారేసరికి ఈ వార్త ఊరంతా గుప్పున పాక్కుతుంది. అప్పుల వారు యమ దూతలవలే ఇంటి మీద పడి, నానా మాటలతో మానం తీస్తారు. మానం పోయాక ప్రాణం వుంటే ఫలితమేమి? ఊళ్ళోని జనాలు దొంగగా ముద్ర వేసి సూటి - పోటి మాటలతో మనసును గాయ పరుస్తుంటారు. వారి హీనమైన మాటలు పడుటకంటే - చావే మేలనిపిస్తుంది. ఎటు ఆలోచించినా మనసు మరణమే శరణ్యమని ఘోషిస్తోంది. ఊళ్ళోకి ఈ వార్త విస్తరించక ముందే ఈ లోకంలో నుండి వెళ్ళి పోవాలి. వెళ్లే ముందు చివరిగా భగవంతుని ధ్యానం చేసుకుంటాను". అనుకొని, మసీదు దిక్కుకి నడిచాడు.

* * *

"ట్రింగ్..... ట్రింగ్" ఫోను మోగింది.

"హలో.... అల్యుమినియమ్ ఫెర్టిలైజర్..." దర్పంగా అన్నాడు. యు.డి.సి. కేశవరావుగారు,

"గాంధీ హాస్పిటల్ నుండి, డాక్టర్ జి. గురుమూర్తిని. మీ రెవరండి సార్". అవతలి నుండి వినిపించింది.

"నేను యు.డి.సి. కేశవరావును చెప్పండి. మీకేమి కావాలండీ" తనే బాస్‌ను అన్నట్లు అడిగాడు. ఆయనకు కొంత నత్తి వుంది.

"ఏమీ అవసరం లేదు. గాని మీ బాసుకు కనెక్షన్ ఇవ్వండి అంతే చాలు. సరేనండి" అన్నాడు.

రూమ్‌లోకి ఇన్‌టర్‌కమ్ నొక్కి."సార్ గాంధీ హాస్పిటల్ నుండి డాక్టర్ జి.... జిగురు మూర్తిగారటండి".

ఆయన మాట తీరుకు నవ్వొచ్చింది.

"చూడండి కేశవరావుగారూ! మన పెద్దలు దేశ బాషలలోకెల్ల తెలుగు లెస్స అని ముద్దుగా అన్నారు. దాన్ని మీరు గ్రామర్ తెలియకనో నత్తి చేతనో లస్స - లస్స చేసి, కర్ణకఠోరముగా చేస్తున్నారు. ఏ భాషనైనా పంక్చువేషన్ పరముగా ఉపయోగించుకుంటే మంచిది. జి. గురుమూర్తిని జిగురు మూర్తిగా మార్చారు. ఆయన వింటే, తల బాదుకొని చస్తాడు. 'జి' అనేది అతని ఇనీషియల్. అచ్చట ఫుల్‌స్టాపుంటుంది. జి. అని కొంత ఆగి గురుమూర్తి అని అంటే, అందముగా, అర్థవంతముగా ఉంటుంది. పని లేనప్పుడు టేబుల్‌పైన పడుకోకుండా వాటిని గూర్చి నేర్చుకుంటే, బాషకు మేలు జరుగుతుంది". సూక్ష్మంగా చురక లేసాను.

గాంధీ హాస్పిటల్ అనగానే నా భృకుటి ముడి పడింది. ఎందుకంటే నాకు తెలిసినంత వరకు బంధువులుగాని, తెలిసిన వారుగాని జబ్బులతో అందులో ఉన్నట్లు లేదు.

గవర్నమెంటు హాస్పిటల్స్ అంటేనే - ఆత్మహత్యల ఆక్సిడెంట్ల పేషంట్లకు పెట్టింది పేరు.

డాక్టర్‌గారు పరిచయస్తుడే ఆయన ఎందుకు చేసి వుంటాడు....?

"హలో... డాక్టర్ గారూ! ఏంటి విశేషం."


"విశేషమేమి లేదు. హరి ప్రసాద్ మీ అబ్బాయేనా?"

"అ.... అవునండి. గుండె గుభేలుమన్నది. వాడు మా ప్రాణం."

"అదృష్టవంతులండీ మీరు. మీ అబ్బాయి తృటిలో ప్రాణాపాయం నుండి గట్టెక్కాడు. మరికొంత ఆలస్యం జరిగి వుంటే దక్కేవాడు కాదు".

"డాక్టర్. మీరేమంటున్నారు? అసలు వాడికేమైంది?" గాభరాగా అన్నాను.

"ఉదయం క్రాసు రోడ్డు వద్ద ఎవరిదో కారు



బాబును గుద్దేసి వేగంగా వెళ్ళిందట. తలకు బలమైన దెబ్బ తగిలి స్పృహ కోల్పోయాడు. ఒంటికి గాయాలై విపరీతంగా రక్త స్రావం గూడా జరిగింది".

"ఇపుడెలా ఉన్నాడండి. ఒంటిలో వణుకు గుండెలో గుబులు కలిగాయి.

"పర్వాలేదు మీరేమి కంగారు పడనవసరం లేదు. బాబు ఆల్‌రెడీ ఒ.కే అతనికి స్పృహ వచ్చి మీ పేరు చెప్పుట వలన మీకు ఫోను చేశాను".

"థేంక్స్ సార్. మీ మేలు మరిచిపోలేను. మాకు పుత్ర బిక్ష పెట్టారు". కృతజ్ఞత ఉట్టి పడుతూ అన్నాను.

"నాకు కాదు మీరు చెప్పేది. మీకు పుత్ర బిక్ష పెట్టింది నేను కాదు. ఎవరో ముస్లీం కరీం పాషానట అతనికి చెప్పండి మీ కృతజ్ఞతలు. సమయానికి ఆదుకున్నాడు కాబట్టి బ్రతికి పోయాడు. లేకుంటే మీకు దక్కేవాడు కాదు. బ్లడ్ బ్యాంక్‌కు వెళ్ళి రక్తం ఆయనే తెచ్చి ఇచ్చాడు. డ్యూటీకి టైమ్ అయిపోయింది. మా బాస్ స్ట్రిక్ట్ మనిషండీ. లేటును సహించలేడు. ప్లీజ్ డాక్టర్ బాబును అశ్రద్ధ చేయకండి. మందుల ఖర్చులు నేను సాయంత్రం వచ్చి ఇచ్చుకుంటాను. అని ఎంతో రిక్వెస్టు చేసి, గాబరాగా పరుగెత్తాడు. ఆ గాబరాలో తన టిఫిన్ గూడా ఇక్కడే మర్చిపోయాడు.

అంతటి పుణాత్మునికి మీరు ఏమి ఇచ్చినా తక్కువే.... పూజించినా తప్పు లేదు". డాక్టర్‌గారు ఇంక ఏదో పొగుడుచున్నాడు.

నాకు కళ్ళు చీకట్లు కమ్ముచున్నాయి. గది గిర-గిర తిరుగుతుంది. నా కాళ్ళు భూమిలోకి కుంచించుకొనిపోతున్నాయి. గుండె ఎండిపోతుంది. శరీరం చెమట కక్కుతుంది. గుండెను చెఱకు మరలో వేసి పిసిరినట్లైంది. 'పాషా!' గోవు వలె గావు కేక పెట్టి వట వృక్షంలా దబేలున నేల కూలినాను. నా అరుపు విని స్టాపంతా పరుగెత్తుకొని వచ్చారు. స్పృహ కోల్పోయిన నన్ను నీళ్లు చల్లి లేవతీస్తినారు.

"ఎల్లయ్యా! పాషా ఎక్కడ, వెంటనే తీసుకొని రావాలి. ప్లీజ్ వెళ్ళు. వద్దు - వద్దు నువ్వెళ్ళవద్దు నేనే వెళ్ళి, క్షమాపణ చెప్పుకొని తీసుకొని వస్తాను. కేశవరావుగారూ! పోలీసు రిపోర్టు ఇవ్వండి. ఆక్సిడెంటు చేసిన కారు ఎవరిదో కనుక్కొని చెప్పమనండి. వారెవరైనా, ఎంతటి వారైనా సరే - వెంటనే అరెస్టు చేయమనండి. గణేష్! కారు బయటకు తీయి. అని గారేజ్ వైపు పరుగు పెట్టాను.

ఇదే విషయం నీతో చెప్పాలని డ్యూటీ నుండి తొందరగా వచ్చాను ఈ రోజు".

"బాబూ!! హరీ!" పెద్దగా అరిచి ఆమె దబేలున నేల కూలింది. ఆమె శరీరమంతా చెమటతో తడిసి వుంది. వెంటనే ముఖంపై నీళ్ళు చిలకరించి లేపాను.

"నేను నీకు ముందే చెప్పాను ఆ విషయం విని తట్టుకోలేవని, గుండె దిటవు చేసుకొమ్మన్నది అందుకే...." బాధతో అన్నాను.

"ఆ విషయం గురించి కాదండి. నేను బాధ పడుచున్నది. కరీం కోసమండి! మన బాబుకు ఆక్సిడెంటు చేసింది నేనేనండి. మా బాబాయి పస్టు ప్లైటుకు స్టేట్స్‌కు వెళ్ళుచున్నాడని తెలిసి, అతన్ని సెండాఫ్ చేయాలని తొందరలో అది జరిగిందండీ. వెను తిరిగి చూసుకునేటంత టైము గూడా లేదు. ఆగితే పోలీసులతో పెద్ద న్యూసెన్సు అవుతుంది. ఏమన్నా అయితే మీరు చూసుకుంటారనే ధైర్యంతో స్పీడుగా వెళ్ళాను".

ఆమె చెప్పింది విని అవాక్కైయ్యాను.

"పాపం. కరీం పాషాకు ఎంతటి అన్యాయం జరిగిందండి. మనం విద్యావంతులమై ఉండి, విచక్షణా రహితంగా ప్రవర్తించాము. విద్యా హీనులమైనాము. కాని అతడు విద్య హీనుడై ఉండి, మానవత్వం ప్రదర్శించి విద్యావంతుడైనాడు. ఔను నీ వన్నది అక్షరాల నిజం. అతడు మనకు చేసిన త్యాగానికి ప్రతిఫలంగా అతని కుటుంబ బరువు బాధ్యతలను మనమే వహించుదాము" దృఢంగా అన్నాను.

"అవునండి. దీనితో అతనికి మనశ్శాంతి చేకూర్చిన వారమౌతాము. కరీం పాషా మనకో నీతి చెప్పి వెళ్ళాడండి! "గొప్ప చదువులు - ముఖ్యం కాదు. గొప్ప గుణం ముఖ్యం మని కాగితం పూలకన్న 'గరిక పూలు' మేలని" చెప్పాడు. అన్నది

"నిజమే.... గాంధీ హాస్పిటల్‌కు పద బాబు ఎలా ఉన్నాడో చూసి వద్దామని" ఆమెను తొందర పెట్టాను.

"అటు కాదండి మనం వెళ్ళవలసింది కరీం పాషా ఇంటి దిక్కు. ఆ పుణ్యాత్ముని అంతిమ సంస్కారం మనమే ఘనంగా జరిపిద్దాము" అన్నది.

ఆమె కృతజ్ఞతాభావానికి జోహార్లు అర్పించుకున్నాను మనస్సులో.

*

## హైకూలు
### (జలపర్వం)

గల గలలు కలకలలు
కలవరింత జావళీ
వాగు జోక తాలికలో...

గట్టు మీద చెట్టు దిలిన
పడవ పూలు మోస్తూ
నది పాలుపుల దిగువాటు...

చినుకుపడ్డ సెలయేట్లో
చిటితాళ్ళుగతి
మౌనరాగ వలయాలు...

ఏకాంతపు ఎదపడియకు
ఎలమి చెలిమి
చుక్క విప్పి చెప్పింది....

తీగ మీద ఊగుతోంది
ఏడురంగులారేస్తూ
చినుకుపూస గుండె...

కొండ పొదుగు
విడిచింది
చినుకు పాలవాగుని...

సాంధ్యశ్రీ

